THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1926 | సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd No H 92

సంపుటి: 19 సంచిక: 40 ** హైదరాబాద్, శనివారం 12-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిభాగం	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

శరీర సౌష్ఠవపోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

జాతీయ బహుమతుల బహూకరణకుగాను అఖిలభారత శరీర సౌష్ఠవ పంచమపోటీ, ఈనెల 15 16 తేదీలలోగా గ్వాలియర్‌లోని లక్ష్మీబాయ్ శరీర వ్యాయామ విద్యాకళాశాలలో జరుగుతుంది. ఈ పోటీలో 64మంది పోటీదార్లు పాల్గొంటారని అనుకుంటున్నారు. వీరిలో 11 మంది స్త్రీలున్నారు. 1965-66 లో జరిగిన జాతీయ శరీరసౌష్ఠవ పరీక్షల నాధారంచేసుకొని, దేశం నలు మూలలనుంది ఈపోటీదార్లను ఎన్నికచేశారు. శరీరసౌష్ఠవం పెంపొందించుకోటానికై ప్రజలను ప్రోత్సహించటానికిగాను, 1959-60లో కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ జాతీయశరీర సౌష్ఠవ ఉద్యమాన్ని ఆరంభించింది.

ప్రస్తుత ఆహార మండలాలపై త్వరలోనే ప్రభుత్వ పరిశీలన



అమెరికన్ సాంకేతిక ప్రగంధ ప్రదర్శనం ఒకటి ఫిబ్రవరి 18 నుంచి హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబిలీహాలులో జరుగుతుంది. ఇందు 7000దాకా సాంకేతిక గ్రంథాలు, 82వేలకా వృత్తులకు సంబంధించిన పత్రికలు ప్రదర్శిస్తారు. ఉస్మానియా యూనివర్సిటీవైస్-ఛాన్సెలర్ డాక్టర్ డి.ఎస్. రెడ్డి ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు. హైదరాబాదులో ఈ ప్రదర్శనముఫిబ్రవరి 27వ తేదీదాకా ఉంటుంది.

మద్యనిషేధంపై ఫిబ్ర 13 న నిర్ధారణ

ప్రత్యేకం ఢిల్లీలో కాంగ్రెసు కార్యవర్గసమావేశం

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11

మద్యనిషేధంపట్ల కాంగ్రెసుపార్టీ దృక్పథాన్ని విధానాన్ని నిర్ధారించేందుకుగాను కాంగ్రెసు కార్యవర్గము ఢిల్లీలో ఫిబ్రవరి 18వ తేదీ రాత్రి సమావేశమవుతుంది.

గతరాత్రి కాంగ్రెసు కార్యవర్గము ఇక్కడ 40 నిమిషాలపాటు చర్చలు జరిపి ఈ నిర్ణయము గైకొన్నది.

ఫిబ్రవరి 17 న మధ్యప్రదేశ్‌లో రాష్ట్రబడ్జెట్ ప్రవేశ పెట్టబడుతుంది ఈలోగానే మద్యనిషేధముపై విధానము ధృవపరచాలని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా కోరారు. మధ్యప్రదేశ్ బడ్జెట్ లో మద్యనిషేధము సడలింపుద్వారా 1.5 కోట్ల ఆదాయము అంచనావేయబడుతున్నది. ఈ రాష్ట్రములోని ఆరుజిల్లాలలోనే మద్యనిషేధము అమలులో ఉంది.

కార్యవర్గము తుది నిర్ణయము గైకొనేవరకూ తాను మద్యనిషేధం రద్దు చేయదలచలేదని శ్రీ మిశ్రా తెలిపారు,

శ్రీ మురార్జీ దేశాయి మద్యనిషేధము రద్దువల్ల కాగుడు వ్యసనము పెరుగుతుందని హెచ్చరించగా తాను మద్యనిషేధానికి వ్యతిరేకిని కానని శ్రీ డి. పి. మిశ్రా అన్నారు. మొత్తం మద్యనిషేధ విధానాన్ని నిర్ధారించి అభివృద్ధికి అనువైన వనరుల్ని ఆలోచించాలనే తాను కోరుతున్నానని ఆయన అన్నారు.

కాంగ్రెసు మహాస్థల నిమిత్తము పంపబడిన 185అనధికార తీర్మానాల్ని కూడా చేపట్టరాదని గత రాత్రి కాంగ్రెసు కార్యవర్గము నిర్ణయించింది. ఈ అనధికార తీర్మానాలు ఈ పార్టి ఎ- ఐ- సి- సి- సమావేశములో పరిశీలింప బడుతాయి. వచ్చే ఎ- ఐ- సి- సి- సమావేశానికి ఇచితప్ప కొత్త అనధికార తీర్మానాలు గైకొనబడవు.

మాజీ కేంద్ర మంత్రి శ్రీ మహావీర్ త్యాగి విమర్శించారు- రైల్వేరవాణా రేట్లు సగానికి సగం తగ్గించాలన్నారు- ఆహార మండలాల రద్దు సమస్యపై ఓటింగ్ తీసుకోవలసిందిగా శ్రీ త్యాగి డిమాండు చేశారు- ఇప్పటికే దేశానికి 8600 కోట్ల అప్పుఉంది- పి-ఎల్-480 కొత్తరకం భారం. కొన్నాళ్ళు పోతే తిండికి గంగవెర్రి లెత్తుతున్నప్పే డబ్బులోను కూడా గంగవెర్రి లెత్తవలసి వస్తుందని శ్రీ త్యాగి హెచ్చరించారు-

బిహార్‌లో ఉత్పత్తి అయిన బొగ్గు ఒకే ధరకు దేశానికంతకూ సప్లయి చేయబడుతున్నట్లు ఆహారం కూడా ఒకే ధరకు ఎందుకు సప్లయిచేయబడరాదని శ్రీ కేదార్ పాండే (బిహార్) సవాలుచేశారు- త్యాంకులు జాతీయం చేయబడాలన్నారు- ఆహార మండలాల రద్దును శ్రీ రాజేంద్రప్రసాద్‌సింగ్ (బిహార్) కోరారు- మధ్యప్రదేశ్ ఆహార మంత్రి శ్రీ గౌతంశర్మ ఆహార మండలాల్ని సమర్థించారు-

నేటి ఉదయం కూడ చర్చ ముగియలేదు-

కాటకప్రాంతంలో పోలీసువారికి అన్నదాన బాధ్యత కూడా

రాయపూర్, ఫిబ్రవరి 11

ఎక్కడా ఆహారం పొందజాలక ఆకలి బాధకు గురవుతున్నట్లు నమ్మిక తోచిన వారెవరికైనా అన్నం పెట్టాల్సిందిగా రాయపూర్ జిల్లా కాటకప్రాంతాల్లోని పోలీసు అధికారులకు జిల్లాఅధికారులు ఆదేశాలిచ్చారు. కాటక నివారణల్లో ఉన్న మేరకు ఈ అన్నదానాలకయ్యే వ్యయాన్ని పోలీసు శాఖ భరిస్తుందట.

+....

ఫ్రాన్స్‌నుండి 1.5కోట్ల విలువగల పాలపొడి, విటమిన్లు కానుక

బొంబాయి, ఫిబ్ర 11

ప్రస్తుతాహారకొరతను ఎదుర్కొడానికి అనువుగా 1.5కోట్ల విలువమేరకు పాలపొడి, విటమిన్లు, క్రిమిసంహారకౌషధాల్ని ఫ్రాన్సు భారత దేశానికి కానుకగా పంపుతున్నట్లు నేడిక్కడ ప్రకటించారు.

సొంతఖర్చుపై ప్రెంచిప్రభుత్వం ఈ కానుకను బొంబాయిరేవుకు చేర్చగలదట.

ఇండో- పాక్ తంతి తపాలా సర్వీసుల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 11

ఇటీవలిసంఘర్షణ పందర్భంగా పాకిస్తాన్-భారతదేశాలమధ్య నిలిపివేయబడిన తంతి తపాలా సర్వీసులు నేటి ఉదయము నుండి ప్రారంభింపబడినట్లు ఇక్కడ అధికారికత్యా తెలుపబడినది. పాకిస్తాన్ పోస్టాఫీసుడైరెక్టర్‌జనరల్ నుండి ఈవేళ ఇందుకుసూచకంగా తంతి చేరింది- లాహోర్‌కుఇంకా రైళ్లు నడవడంలేదు కనుక తపాలు పశ్చిమ పాకిస్తాన్‌నిమిత్తం డోగాయివద్ద, తూర్పు పాకిస్తాన్‌నిమిత్తంగెదేకరింగ్ జీలవద్ద బదలాయించుకోబడుతుంది. (ఈసూచన భారతప్రభుత్వం కాలించినదే)

మిగిలిన తంతి తపాలా నిబంధనలు రేట్లు యథాపూర్వంగానే వర్తిస్తాయి.

కుస్తీయాలోను, ఢాకాలోనురెండు టెలిఫోన్ ఛానల్స్ ఏర్పాటుచేయబడినందున తూర్పుపాకిస్తాన్‌కు ఈఉదయం కలకత్తా నుండి ట్రంక్‌కాల్ సౌకర్యం కూడా మొదలైనది.

గల్లంతైన విమానం ఆచూకీ తెలిపితే రు. వెయ్యి బహుమతి

కాశ్మీర్ ప్రభుత్వ ప్రకటన

జమ్ము, ఫిబ్రవరి 11

గత ఆదివారమునాడు బనిహాల్ కనుమ ప్రాంతాల్లో గల్లంతైన ఐ ఎఫ్. విమానం ఆచూకీ తెలిపిన వారికి కాశ్మీర్ ప్రభుత్వము వెయ్యి రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది.

బనిహాల్ కనుమల్లో మంచుపాతము వల్ల దారితెలియక ఆ విమానం అక్కడెక్కడో కూలిపోయిఉంటుందని భావించబడుతున్నది.

ఆదివారము సాయంత్రము నుండి విమానాలు, హెలికాప్టర్లు ద్వారాను, భూమిమీదపరిశీలకబృందాల ద్వారాను ఆ విమానాన్ని కనుగొనడానికి సాగిస్తున్న ప్రయత్నాలు ఎంతవరకూ ఫలించలేదు

ఈ విమానములో 31గురు ప్రయాణీకులు, 4గురు వైమానికులు ఉన్న విషయము [illegible]

ఆహార మండలాల రద్దుకు విషయ నిర్ణయసభ ఒత్తిడి

వెంటనే రద్దుచేయడానికి వీలులేదని శ్రీ సుబ్రహ్మణ్యం వాదన

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11

ఆహార మండలాల రద్దు సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిశీలించుటకు కాంగ్రెస్ విషయ నిర్ణయసభ నేడు ఒత్తిడి తెచ్చింది.

కాంగ్రెస్ విషయ నిర్ణయసభ కొన్ని సవరణలతో ఆహార వ్యవసాయ పరిస్థితిపై ప్రతిపాదించిన అధికార తీర్మానాన్ని అంగీకరించింది-

దేశ ఆర్థిక పరిస్థితిపై ఈ రాత్రి 8-30 గంటలకు తీర్మానం పక్షగీవంగా ఆమోదింపబడిన అనంతరం విషయ నిర్ణయసభ రెండురోజుల సమావేశం ముగిసింది- రేపు ఉదయం 9-30 గంటలకు కాంగ్రెసు మహాసభ ప్రారంభమవుతుంది-

ఆహార వ్యవసాయ తీర్మానానికి విశ్వనాథపాండే తక్షణమే ఆహార మండలాల రద్దుచేయాలంటూ తెచ్చిన సవరణపై సభ్యులు ఓటుతీసుకొనమని కోరగా సుబ్రహ్మణ్యం ఆ ప్రతిపాదనను అంగీకరించలేదు. ఆహార మండలాల రద్దు ప్రతిపాదనను తాము ముమ్ముందు ఆలోచిస్తామన్నారు. సభలో గందరగోళం పదినిమిషాలపాటు చెలరేగింది. కొనసు సవరణను ఓటుకుపెట్టారు కాని ఫలితాన్ని వెల్లడించలేదు కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ మరియు ప్రధాని శ్రీమతి గాంధి జోక్యం కల్గించుకొని భవిష్యత్తులో ఆహార మండలాల రద్దును ఆలోచిస్తామని రాజీ ప్రతిపాదన చేశారు అప్పటికి చాలామంది వెళిగేట్లు వ్యతిరేకతను తెలిపారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఆహార మండలాలను వెంటనే రద్దుచేయడంవల్ల గందరగోళం బయలుదేరుతుందన్నారు. కాని వెళిగేట్లు రద్దుకావాలని అన్నారు. సుబ్రహ్మణ్యం దీనిపై ఆహారధాన్యాల వ్యాపారస్తులు ఆ వెళిగేట్లకు మద్దతుఇస్తూ ఉండవచ్చని ఆహార మండలాల విషయాన్ని పరిశీలిస్తామని ప్రస్తుత సవరణను అంగీకరించిన క్లిష్టతలు చాలా ఉత్పన్నమవుతాయన్నారు. ప్రస్తుత ఆహార మండలాలు పనిచేసే విధానాన్ని ప్రభుత్వం త్వరలోనే సమీక్షించగలదని హామీఇచ్చారు

పాండే సవరణకు అనుకూలుగు ఒక వైపు వెళ్ళిన ఓట్లు లెక్కపెట్టుటకు వీలవుతుందని కాంగ్రెసు అధ్యక్షులు కోరగా సభ్యులు ఎవరూ ముందుకు రాలేదని దీనిపై సుబ్రహ్మణ్యం అంగీకరించిన సవరణలతో అధికార తీర్మానాన్ని కాంగ్రెసు కార్యవర్గి మన్నెన్ ఓటుకుపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపబడినటుల ప్రకటించడం తర్వాత అందిన సమాచారం తెలుపుతున్నది.

కేరళ ప్రజలకు హామీ

ప్రధాని మరియు విద్యుత్ ఉత్పత్తి చేసే రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహకారంతో కేరళ రాష్ట్ర ఆహార పరిస్థితిని అభివృద్ధిచేయుటకు తాము సాయశక్తులా కృషి చేస్తామని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు హామీ ఇచ్చారు. వెంటనే ప్రభుత్వం ఆహార ధాన్యాల గుత్త సేకరణ విధానాన్ని ప్రవేశపెట్టడానికి ఆహార మండలాల రద్దుచేయడానికి వీలు లేదన్నారు. జాతీయ విధానాల నిర్ణయించేముందు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను గ్రహించాల్సి ఉంటుందన్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి హెచ్చింపునకు రసాయనిక ఎరువులు అవసరమని అందువల్ల రసాయనిక ఎరువుల పరిశ్రమకు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నామన్నారు. ఆహార ధాన్యాల దిగుమతి తప్పనిసరి అయిందని ఇతర దేశాలపై ఆహార ధాన్యాల విషయంలో ఆధారపడటాన్ని వీలయినంత త్వరగా అంతమొందించగలమన్నారు.

మన ఉపన్యాసాలంటే వరుణదేవునికి కూడా భయం!

నెహ్రూనగర్, ఫిబ్ర 11

ఈయేడాది ముప్పైన్నడూ సంభవించనంత కాటకానికి దారితీసే వర్షాభావ పరిస్థితులమధ్య నిన్న కాంగ్రెసు మహాసభలు జరుగుతున్న నెహ్రూనగర్‌లో జల్లులుపడడం ఆనందాశ్చర్యాన్ని కలిగించింది.

పండిట్లో ఆహార సమస్యపై చర్చ జరుగుతుండగా జయటవర్షం పడింది.

మన ఉపన్యాసాలకు వరుణదేవుడు కూడా కదిలివచ్చాడు అని ఒక ప్రతినిధి ఛలోక్తిగా వ్యాఖ్యానించాడు.

స్వర్గీయశాస్త్రి నియోజక వర్గంనుండే లోకసభకు శ్రీమతి ఇందిర పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

లోకసభా స్థానానికి జరుగనున్న బై ఎలక్షన్‌కు శ్రీమతి ఇందిరాగాంధీ ఎటువంటి పోటీలేకుండా ఎన్నుకోబడగలదని విశ్వసనీయముగా తెలుస్తున్నది.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిజీ దివంగతులవటమువలన అలహాబాద్ నియోజకవర్గములో ఖాళీ ఏర్పడింది. ఆ నియోజకవర్గమునుండే శ్రీమతి ఇందిరాగాంధీ, లోకసభకు నిలబడటానికి సంకల్పించింది. ఆమె ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలు.

1967లో జరగనున్న సాధారణ ఎన్నికలకు ఈ బై ఎలెక్షన్‌కు అల్ప వ్యవధి (9నెలలు) ఉండటము వలన, సంయుక్త సోషలిస్టు పార్టీగాని, జనసంఘమువారుగాని శ్రీమతి ఇందిరాగాంధీకి పోటీ నిలబడరని, ఆమె ఎటువంటి ప్రతిఘటన లేకుండా లోకసభకు ఎన్నికవటము తథ్యమని రాజకీయ పరిశీలకులు తెలుపుతున్నారు.

ఉన్నావ్ నియోజక వర్గము నుంచి లోకసభకు పోటీచేయ వలసిందిగా ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు నాయకులు ప్రధానిని కోరారు. అదే సమయంలో, తూర్పురాష్ట్రమునుంచి పోటీ చేయవలసిందిగా పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ కోరారు. శ్రీమతి ఇందిరాగాంధి లోకసభలో ఎన్నికవటానికి వీలుగా పంజాబ్ సభ్యులొకరు వైదొలగటానికి సిద్ధపడ్డారని తెలిసింది. ఐతే ఆయన పేరు వెల్లడించటానికి ముఖ్యమంత్రి శ్రీరామకిషన్ నిరాకరించారు.

(యు. పి. యస్)

హంఫ్రీ దౌత్య పర్యటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 11

అమెరికాఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ వీట్నాం విషయంలో అమెరికా విధానాలను అవగాహనపరచే నిమిత్తము వరుసన జాంజిబార్, వియంటైన్, కరాచీ, న్యూఢిల్లీ, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లకు వెళ్తారు.

ప్రస్తుతం ఆయన సైగాన్ లో ఉన్నాడు.

భారతవాయకులతో ఆయన చర్చల సందర్భంగా తెనిసా సమావేశం తిరిగి ఏర్పాటుచేసే విషయం పరిశీలిస్తాడని కూడా అనుకొంటున్నారు.

క్రొత్తరకం జెట్ విమానం

మ్యూనిచ్, ఫిబ్రవరి 11

అతి దీర్ఘమైన "రన్ వే"లతో నిమిత్తం లేకుండా పైకి బయలుదేరి వెళ్ళటానికి అనువుగా కొత్తరకం జెట్ విమానాన్ని పశ్చిమజర్మనీకిచెందిన డోర్నియర్ ఎక్స్‌వారు ప్రిటన్‌కు చెందిన హాకర్ సిడ్డే సంస్థ సహకారంతో నిర్మించారు ఇవిపశ్చిమజర్మనీమిలటరీ శాఖకోసం ప్రత్యేకంగా తయారుచేయబడినవి. దీనిలో విస్టల్ నిడ్లీ, రాయిస్ ఇంజనులు ఉపయోగించబడినవి.

పార్లమెంటు బడ్జెట్ సెషన్‌కు 24 కొత్త బిల్లులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ఈ నెల 14 నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెటే సమావేశంలో 24 కొత్త బిల్లులు ప్రవేశ పెట్టబడుతాయి. లోకసభ ముందు కీలక సమావేశంలో అసంపూర్తిగా నడలిన 14 బిల్లులు కలవు. రాజ్యసభముందు పరిశీలన పూర్తికాని 8 బిల్లులుకలవు, లోకసభ నుండి మరొకొమ్మిది బిల్లులు రాజ్యసభ పరిశీలనకు పంపబడుతాయి.

మూడు రాష్ట్రాల్లో అధికారానికై స్వతంత్ర పార్టి తలంపు

కార్యదర్శి శ్రీ మాసాని వివరణ

భువనేశ్వర్, ఫిబ్ర 11

1937 జరగనున్న ఎన్నికలల్లో ఒరిస్సా, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అధికారంలోకి రావడానికి స్వతంత్రపార్టీ సర్వశక్తులూ సమీకరిస్తుందని నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో పార్టీ కార్యదర్శి శ్రీ ఎం.ఆర్ మాసాని వెల్లడించారు. మిగతా రాష్ట్రాల్లో కాంగ్రెసుకు గల కృతిరాధిక్యమును తగ్గిస్తుందట. ప్రతిపక్షాలతో స్వతంత్రపార్టీ ఎన్నికల ఒప్పందాలు కుదుర్చుకోదు గాని ప్రజాస్వామిక ప్రతిపక్షాలతో సర్దుబాట్లుచేసుకుంటుందని శ్రీ మాసాని అన్నారు. తమపార్టీ స్వతంత్రులతో మాకాంగ్రెసుయేతరవర్గంతోను కలువదన్నారు కూడా.

పూర్తి మెజార్టి రానప్పుడు మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి స్వతంత్రపార్టీ సమ్మతిస్తుందా అన్న ప్రశ్నకు శ్రీ మాసాని బదులివ్వలేదు. పశ్చిమ జర్మనీలో 17 సంవత్సరాలపాటు మిశ్రమప్రభుత్వమే ఉందనిఆయన ఉదాహరించారుకూడా.

శ్రీ పి. ఎస్. ఆర్. అప్పారావు

హైదరాబాద్, ఫిబ్ర 11

రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రాలయంలో ప్రత్యేక రిక్రియ ఆఫీసరుగా డా॥ పి ఎస్. ఆర్. అప్పారావు నియమింపబడుతారు. వివిధ అకాడమీలు మరియు రాష్ట్రంలోనిస్వచ్ఛంద సాంస్కృతిక సంస్థల మధ్యసంధాన అధికారిగానీయ వ్యవహరిస్తారు ఈ మంత్రాలయం ప్రచురణలు మరియు వ్యవస్థా విభాగాన్ని పీరు పర్యవేక్షిస్తారు.

...

2.6 లక్షల టన్నుల బియ్యం

ఆహార కార్పొరేషన్ చే ఇప్పటి వరకు ఆంధ్రలో సేకరణ

హైదరాబాద్, ఫిబ్ర 11

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు భారత ఆహార కార్పొరేషన్ 2.6 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించింది. దీనికి మూడురెట్ల బియ్యాన్ని నిల్వచేయాలని ఈ కార్పొరేషన్ ఉద్దేశిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పరిధావరపు లెవీ మొత్తం 1.2 లక్షల టన్నులని ఇందులో 49 వేల టన్నులు సేకరించబడినదని కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

హైదరాబాద్, విశాఖపట్టణాలలో మూడునెలలకు సరిపోను బియ్యము కోటా నిల్వచేయబడినది. వెలకు హైదరాబాద్ నగరంలో [illegible]

దేశాన్ని అమెరికన్లకు అప్పగిస్తున్నాడనిశ్రీసుబ్రహ్మణ్యంపైవిమర్శ

ఆహార విధానంపై విషయ నిర్ణయ సభలో తీవ్ర ప్రతిఘటన

ఆహార మండలాల రద్దుకు పలువురి డిమాండు

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11

సుష్ఠుగా విదేశీ సహాయంమీద కేంద్రీకృతమైన భారతప్రభుత్వ ఆహారవిధానాన్ని, ఫెర్టిలైజరు కర్మాగారాల స్థాపన విధానాన్ని పూర్తిగా మార్చడం జరగాలని కాంగ్రెసు విషయ నిర్ణయసభలో ఆహార వ్యవసాయ తీర్మానం మీద నిన్న నేడు జరిగిన చర్చలో అధికసంఖ్యాక ప్రతినిధులు డిమాండు చేశారు. ఆహారపు లోటును గురించి రకరకాల లెక్కలు రోజుకొకటి చొప్పున చెబుతూ దేశాన్ని అమెరికాపాలు చేస్తున్నారని కేంద్రాహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని చాలామంది ఈ చర్చలో దుయ్యబట్టారు

ఆహార వ్యవసాయ విధానాలకు చెందిన అధికారతీర్మానంపై గతరాత్రి విషయనిర్ణయసభలో ముగియని చర్చ ఈ ఉదయం తిరిగి చేపట్టబడింది.

శ్రీఎస్, ఎన్.మిశ్రా విమర్శ

ఆహార విధానం ఆర్థిక విధానంపై కాంగ్రెస్ కార్యవర్గం రూపొందించిన తీర్మానాన్ని చూస్తే అసలుకార్యవర్గం ఆలోచించడం కట్టిపెట్టిందనిపిస్తున్నదని శ్రీఎస్ ఎన్.మిశ్రా విమర్శించారు. కేరళరాష్ట్రం ఇడు ములు కార్యవర్గాన్ని కదిలించినట్లులేదన్నారు. శ్రీ సుబ్రహ్మణ్యం అనుసరిస్తున్న పద్ధతి దేశానికి ఆత్మహత్యాసదృశమనిఆయన హెచ్చరించారు. ఆహార పదార్థాల లోటును 8 మిలియన్ టన్నులనుండి 80 మిలియన్ టన్నులదాకా మార్చి మార్చి చెబుతున్నారనీ తాజాఅంచనాలు 10 మిలియన్ టన్నులనీ శ్రీ మిశ్రాఅన్నారు. రష్యాతోపాటే అమెరికాతోనూ మనకు సత్సంబంధాలు అవసరమేగాని ఆత్మగౌరవంగల దేశానికి ప్రధానిగా శ్రీమతి ఇందిర అవసరమైతే తనఅమెరికాయాత్రను ఆరునెలలోపేడాదో వాయిదావేసి అమెరికాయాత్ర అనంతరము మనకేదో ఒరుగుతుందన్న అభిప్రాయాన్ని తొలగించాలని శ్రీమిశ్రాగారు. ఆహార సమస్యను జాతీయ సమస్యగా గైకొని అన్నిపార్టీల ప్రతినిధులతో ఒకజాతీయాహారమండలి ఏర్పాటుచేసుకోవాలని అయన ప్రతిపాదించారు ఆహార మండలాలురద్దయి దేశానికి ఒకే మండలం ఉండాలని ఆయనఅనగా కరతాళధ్వనులు చెలరేగాయి. వేరళ ప్రజల్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్దేశాలుమారాలనీ అక్కడ భూమి నాలు తొలగింపబడాలన్నారు. మన ఆహార ఆర్థిక రంగాల్ని అమెరికన్ పారిశ్రామిక వేత్తల చేతుల్లో పెట్టరాదని ఆమె విమర్శించారు. భూమి సేకను నిర్మించి దేశాన్ని కాపాడాలన్నారు.

కేరళ ప్రతినిధి నిష్కర్ష

కేరళ ప్రతినిధి స్టీఫెన్ మాట్లాడుతూ తాను మద్రాసునుగాని,ఆంధ్రప్రదేశ్‌నుగాని, ఆహార మంత్రిగాని నెపపెట్టదలుచుకోలేదనీ కేరళ ప్రజల దయనీయస్థితి గమనించి వారు బతకాలా చావాలా, తినాలా మూడాలా తెల్పిచెప్పవలసి దిగా కోరుతున్నానని వక్కాణించారు. మరో కోరతీయునికి 240 గ్రాముల రేషన్ లభిస్తున్నప్పుడు కేరళ పౌరుడు 289 గ్రాములిచ్చినా సంతృప్తిపడడు. యావత్తుదేశానికి ఒకే ఆహార విధానం ఉండేట్లు చూడడమే కర్తవ్యమని స్టీఫెన్ స్పష్టపరిచారు. మీగులు రాష్ట్రాల నుండి ధాన్యం గైకొని తరుగు రాష్ట్రాలకు ఇవ్వాలన్నారు. జాతీయ సమగ్రతా లక్ష్యసాధనకిదొకమార్గమని స్టీఫెన్ వివరించారు.

శ్రీమతి ఎం- కమలం మళయాళములో మాట్లాడుతూ 18 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా ఆహారంఎందుకు అందడంలేదని సవాలు చేశారు- దేశమంతాకలిసి కేరళకు తిండిపెట్టవలసిందేనని ఆమె డిమాండు చేసింది-

శ్రీ కైలకుమారముఖర్జీ (వ.బెం) పట్టణ ప్రాంతాలన్నిటా రేషనింగ్ ప్రవేశపెట్టాలనీ, ముఖ్యమంత్రుల నిర్ణయాల్ని పూర్తిగా అమలుజరిపిన రాష్ట్రం ఒక్క పశ్చిమబెంగాలేనీ అన్నారు-

శ్రీ మహావీర్ త్యాగి విమర్శ

ఆహార మండలాలవల్ల ప్రాంతీయాభిమానాలు రెచ్చిపోతున్నాయని అంతా సేద్యానికి తెలిసి అధికోత్పత్తి జరగడమేకాక వాణిజ్యపంటలద్వారా విదేశీద్రవ్యం ఆర్జించిపెట్టడము కూడా సంభవించిందని ఆయన ప్రస్తావించారు.

శ్రీమాలవీయ డిమాండు

మాజీకేంద్రమంత్రిశ్రీ కె.డి.మాలవీయ మాట్లాడుతూ విదేశీ యజమానులు మనదేశంలో ఫెర్టిలైజరు కర్మాగారాలు స్థాపించి వారే ధరలు నిర్ణయించి కంట్రోళ్లు తొలగించడానికి అనుమతించడమంటే ఇది అమల్లోకి వచ్చిన మరుక్షణం సోషలిజానికి సమాధి కట్టినట్లేనన్నారు. ఈ తప్పుడు నిర్ణయాన్ని మార్చడానికి ప్రధాని శీఘ్రపరిపాలనా పరిశీలించాలని ఆయన కోరారు

ఆహారమంత్రి గత నాల్గయిదు నెలల్లో ఆహారంలోటు అంచనాల్ని మార్చి మార్చి చెబుతున్నారనీ నిజంగా ఘోరజామం వస్తుందనుకుంటే అది గట్టిగా చెప్పడం మంచిదనీ కాని తానుమాత్రం అలా చేయజాలమనీ మనకు ఏర్పడుతుందనుకోడంలేదనీ శ్రీ మాలవీయ అన్నారు. రోగనిదానం తెలియని డాక్టరుకు చికిత్స అప్పగించాం, చివరకు రోగము శల్యగతమౌతున్నదని ఆయన అనగా సభవారు హర్షధ్వానాలు కావించారు. రైతులతోటు ఏమీలేదనీ మన ప్రయోగాలు విఫలిస్తే ధయిర్యముగా ఒప్పుకొని అనుభవ పూర్వకమైన మరో మార్గం ప్రత్యక్షము విజ్ఞత అనీ శ్రీ మాలవీయవిమర్శించారు. ఆహార శాఖ శ్రీ ఎస్. కె. పాటిల్‌కు అప్పగిస్తే బాగుంటుందని కూడా ఆయన సూచించారు. బ్యాంకుల్ని జాతీయంచేయాలని కూడా శ్రీమాలవీయ మరోడిమాండు కావించారు.

శ్రీమతి శారదా ముఖర్జీ (మహారాష్ట్ర), ఆహార రంగంలో విదేశీ బంధాలు సడలింపబడాలనీ అక్కడ భూమి [illegible]

రాజస్థాన్ అణుశక్తి కేంద్రం

1969కి పూర్తి కావచ్చని కెనడా శాస్త్రవేత్త డా॥ రేలర్ వివరణ

బొంబాయి, ఫిబ్ర 11

కెనడా సహకారంతో భారతప్రభుత్వము రాజస్థాన్‌లో నిర్మిస్తున్న అణుశక్తికేంద్రం 1969లో పని ప్రారంభించగలదని కెనడా అణుశక్తి నిపుణులు డా॥ డి-సి- రేలర్ అన్నారు.

ఎనిమిదిలోట్లు డాలర్ల వ్యయముతో నిర్మిస్తున్న ఈకేంద్రపుశక్తి 200 మెగావాట్లు ఉంటుంది,

రేలర్ డా॥ భాభా శక్తిసామర్థ్యాలను ఉగ్గడించారు.

చికోరీదిగుమతినిషేధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ఏరకమైన దిగుమతి వ్యాపారస్తులకుగానీ చికోరీ, చికోరీపొడి దిగుమతి చేసుకోడానికి అనుమతించరాదని భారత ప్రభుత్వము నిర్ణయించింది. మునుపు ప్రెంచి కాఫీ ఎగుమతులున్న వారికికూడా చికోరీ దిగుమతికి అనుమతి ఇవ్వబడదు.

నేడు లేదు
ఉ॥ 11-30 గం॥
ప్రత్యేకాకర్షణలు:
బి. ఎన్. పొడక్షన్స్:
"రాజు పేద"
(కొత్త సినిమా)
దా: ఎన్. టి. రామారావు ఎస్. వి. రంగారావు, ఆర్. నాగేశ్వరరావు, లక్ష్మీరాజ్యం, సుధాకర్.
సాగర్ టాకీస్
హైదరాబాద్

నేడే చూడండి
ఆనంద్ గారి ఫిల్మ్స్ సమర్పించు
పద్మిని పిక్చర్స్:
కథా నాయకుడు
కథ
ఈస్టుమన్ కలర్) (తెలుగు)

దర్శకత్వం: బి. ఆర్. పంతులు
సంగీతం: కోదండపాణి
తా: యం. జి. రామచంద్రన్, నంబియార్, అంజలి నాట్యతార జయలలిత, యల్. విజయలక్ష్మి.
రీగల్ - ఖైరతాబాద్. హై
ఆటలు: 2-30, 6-00, 9-30
-పూర్ణా రిలీజ్

నేడే చూడండి
ఈస్టుమన్ కలర్
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్ - పరంగల్
ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్
అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైసెస్
-విడుదల నవయుగ

నేడే చూడండి:
దేవి ఫిల్మ్స్:
గంగా-కి-లహరెం
(కలర్)

నిర్మాత, దర్శకుడు: దేవికర్మ
సంగీతం: చిత్రగుప్త
తా॥ సావిత్రి, ధర్మాదత్, ప్రదీప్‌కుమార్, కన్నకన్, నటి: హుసేన్.
సుభాష్-సుమీరాబాద్ హైదరాబాద్
షీష్ మహల్ - అమీర్‌పేట్, హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

చాంద్రి విశ్వావసు సం॥
మాఘ కృష్ణ అష్టమి
రా 2-30 విశాఖ రా 8-51
రాత్రి 1-6 మొ: 2-47 వరకు
(శాలివాహనశకము:23-11-1887)
12-2-1966 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

12 ఫిబ్రవరి 1966 శనివారం

విదేశీ సహాయం

—(o)—

జైపూరులో జరుగుచున్న అఖిల భారత జాతీయ కాంగ్రెసు డెబ్బదియవ వార్షిక మహాసభ సందర్భములో మన దేశపు ఆర్థిక పరిస్థితిని గూర్చి కాంగ్రెసు కార్యవర్గానికి కేంద్ర ప్రభుత్వ పరిణాళికా శాఖామంత్రి శ్రీ అశోక్ మెహతా ఒక ముసాయిదా నివేదికను సమర్పించినారు. జైపూరులో కాంగ్రెసు కార్యవర్గానికి కేంద్ర ప్రణాళికా శాఖామంత్రి శ్రీ అశోక్ మెహతా సమర్పించిన యీ ముసాయిదా నివేదిక చాల ముఖ్యమైనదని చెప్పక తప్పదు. నేటి మన జాతీయ ఆర్థిక పరిస్థితిలోని అత్యవసరమైన కొన్ని ప్రధాన అంశాలమీద శ్రీ అశోక్ మెహతా తమ ముసాయిదా నివేదికలో ప్రయోజనకరమైన అభిప్రాయాలను ప్రకటించినారు. వీటిలో, ప్రస్తుత పరిస్థితియందు, విదేశీ సహాయ అవసరాన్ని గూర్చి శ్రీ అశోక్ మెహతా ప్రకటించిన అభిప్రాయము మరింత ముఖ్యమైనది. ఇటీవల మన దేశములోని కొన్ని వర్గాలు విదేశీ సహాయము పట్ల తీవ్రమయిన వైముఖ్యాన్ని వెల్లడించడము జరుగుచున్నది; విదేశాల మీద ఆధారపడకుండా మన దేశము అన్ని రంగాలయందు స్వయం సమృద్ధిని సాధించవలెనను ఉద్దేశ్యము ఉండడము, అందుకొరకు కృషి జరుపడను సంతోషించవలసిన విషయమే. అయితే వాస్తవిక పరిస్థితుల దృష్ట్యా యిది యెంత వరకు సాధ్యము కాగలదు. యీ సదుద్దేశ్యాన్ని వెంటనే యెంతవరకు అమలు జరుపగలము అను ప్రశ్నలకు సరియైన సమాధానాలను వెదుకవలసి యుండగలదు.

నేటి మన దేశపు ఆర్థిక పరిస్థితిలో నేల విడిచి సాముచేయడము ప్రమాదకరమని చెప్పవలెను. ఈ ప్రమాదాన్ని సకాలములో గుర్తించి విదేశీ సహాయము యీనాడు మనకు అత్యావశ్యకమని నొక్కి చెప్పినందుకు ప్రణాళికా శాఖామంత్రి శ్రీ అశోక్ మెహతాను అభినందించవలసి యున్నది. భవిష్యత్తులో మన ఉత్పత్తులు అధికమయి మన విదేశీ ద్రవ్య మారకపు పరిస్థితి మెరుగు పడడానికి. భవిష్యత్తులో దిగుమతులు తగ్గిపోయి యెగుమతులు పెరిగే అవకాశాలు యేర్పడడానికి యీ రోజు మన దేశములో ఉత్పత్తి అవకాశాలను యితోధికముగా కల్పించవలసి యున్నది. యిందుకొరకు విదేశీ సహాయము అవసరమని శ్రీ మెహతా తమ ముసాయిదా నివేదికలో స్పష్టీకరించినారు. భవిష్యత్తుకు సంబంధించిన ఉత్పత్తుల పెంపుదలకే గాదు యీ రోజు ఆహార సమస్య సత్వర పరిష్కారానికి గూడ మనము విదేశాల నుండి సహాయాన్ని పొందక తప్పదు; అయితే ఆహార సహాయము నిజానికి తప్పని సరిగా అవసరమయినది కాదు; మన వ్యావసాయిక కృషి, మన ఆహార విధానాలు మరికొంచెము సమర్థవంతముగా నున్నచో మనకు ఆహార సమస్య అంత తీవ్రమయినది కాదు.

ప్రత్యేకించి భారీ పరిశ్రమలకు, సాంకేతిక అభివృద్ధికి విదేశీ సహాయము మనకు యింకను దొరుకవలసి యుండును. నేటికి గూడ యూరపులోని అధునికమయిన దేశాలు కొన్ని విదేశీ సహాయాన్ని తీసుకొనుచున్నవి; జపానులోని ఉక్కు పరిశ్రమ పూర్తిగా విదేశీ ఋణాలతో నిర్మితమయినదని యిటీవల జపాన్ నుండి వచ్చిన ప్రతినిధి వర్గనాయకుడు వెల్లడించినాడు. అందువలన మన దేశపు పారిశ్రామిక అభివృద్ధికొరకు విదేశీ సహాయాన్ని పొందడములో మనము సిగ్గుపడవలసిన పనిలేదు. అయితే యీ సందర్భములో శ్రీ అశోక్ మెహతా చెప్పిన మరికొన్ని విషయాలను గూడ గమనించవలసియున్నది. మన పథకాలలో, ప్రాజెక్టులలో, పరిశ్రమలలో పెట్టిన డబ్బుకు తగిన ఫలితాలు యింకను అందడములేదని, ప్రభుత్వ రంగపు పథకాలలో సమర్థత పెరుగవలసి యున్నదని శ్రీ మెహతా విశదపరచినారు. ఇదిగాక ఆదాయాలలోని వ్యత్యాసాన్ని తొలగించి, ధరలను అదుపులో పెట్టి, సాంఘిక న్యాయము కలిగించడానికి, సమానతలున్న సమాజాన్ని నిర్మించడానికి ఒక జాతీయ విధానాన్ని రూపొందించవలెనని శ్రీ మెహతా ఉద్ఘాటించినారు. శ్రీ మెహతా అభిప్రాయపడినట్లు యిటువంటి విధానాన్ని రూపొందించడముతో సరిపోదు; సత్వర ఫలితాలు దొరుకునట్లుగా దానిని సమర్థవంతముగా అమలు పరచవలసి యుండును. —....

వాల్కాట్ కేసులో మరో 5 గురి అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 11

వాల్కాట్-డాంకే రహస్య రవాణా వ్యాపారం కేసు సందర్భంగా అరెస్టయిన మరో 5 గురిని ఫిబ్రవరి 22 వరకూ రిమాండులో ఉంచుతూ ఉత్తర్వు చేయబడింది. ఈ ఐదుగురినీ మొన్న నిర్బంధించారు. వీరు వాల్కాటుకు భారత కరెన్సీ సప్లయి చేస్తూ అతడు చేరవేసినధాంగనరుకు అమ్ముడు పెట్టడానికి సాయపడుతుండేవారట. ఈ కేసులో ఇప్పటికి నిర్బంధింపబడినవారు 9 మంది. —....

బొంబాయి రేవులో తొలిఅమెరికన్ గోధుమ నౌక

మొదటిబస్తా మహారాష్ట్ర ఆర్థిక మంత్రికిలాంఛనముగాసమర్పణ

బొంబాయి, ఫిబ్రవరి 11

భారతీయులకు ఆహార ధాన్యాల విరాళంగా అమెరికన్ ప్రజలు పంపిన గోధుమలతో తొలి నౌక నిన్న బొంబాయిరేవు చేరింది. రేవు ప్రదేశములో జరిగిన ఒక ఉత్సవంలో ఈ గోధుమలను దింపినప్పుడు తొలిబస్తా ఒకటి లాంఛనప్రాయంగా అమెరికా కాన్సుల్ జనరల్ మిల్టన్ రిచెల్ మహారాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎస్. కె. వాంఖ్వాడేకు సమర్పించాడు.

టెక్సాస్ నుండి అమెరికన్ గోధుమల్ని తెచ్చిన ఈ తొలినౌక నిన్న బొంబాయి హార్బరుచేరగా నేడు గోధుమల్ని దింపడం జరిగింది. ఈనౌకలో 288 టన్నుల గోధుమలు మన దేశానికి చేరాయి.

గత డిసెంబరు 10న భారతదేశానికి ఆహార సప్లయిల్ని పునః ప్రారంభించడానికి ఇండియా అమెరికా దేశాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం మన దేశానికి చేరిన తొలి గోధుమ నౌక ఇదే. ఈఒప్పందం ప్రకారం పి. ఎల్. 480క్రింద 1 కోటి మిలియన్ టన్నుల గోధుమ మన దేశానికి వస్తుంది. ఫిబ్రవరి రెండు కుదిరిన వారో ఒప్పందం ప్రకారం మరో 8మిలియన్ టన్నుల ధాన్యాలు అమెరికానుండిలభించగలవు.

ఇండియాను ఆదుకోవాలని ఉథాంట్ విజ్ఞప్తి

కాటక పరిస్థితుల్ని భారత దేశం అధిగమించే సహాయం చేసేందుకు ప్రపంచ రాజ్యాలకు అభ్యర్థన

న్యూయార్కు, ఫిబ్ర 11

భారతదేశంలో తీవ్రాహారపరిస్థితిని యెదుర్కొని ఆక్కడి ప్రజలకు ధాన్యాలు అందజేయడానికిగాను ప్రపంచ దేశాల్లో సహాయం చేయగలిగిన వాటన్నింటికీ విజ్ఞప్తి చేయడానికి ఐక్య రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అంగీకరించారు.

గత కొన్ని వారాలుగా ఈవిషయమై ఉథాంట్ భారతప్రభుత్వ ప్రతినిధులతోను, ఇతర దేశాల ప్రతినిధులతోను చర్చలు సాగిస్తూ వచ్చారు.

గత డిసెంబరులో భారతాహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడికి వచ్చినప్పుడు ఉథాంటునకు లిఖిత పంచరాజ్యాల సహాయానికై ఉథాంటు విజ్ఞప్తిని గురించి మాట్లాడి ఉన్నారు కూడా. అప్పటి నుండి ఉథాంటుఅమెరికాతోను, కెనడాతోను సమాలోచించారు.

సమితి ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టరు జనరల్ శ్రీ బి. ఆర్. సేన్ ప్రస్తుతం న్యూఢిల్లీలోనే ఉన్నారు.

ఉథాంటు భారతదేశాన్ని ఆదుకోవాల్సిందిగా ప్రపంచ రాజ్యాలకు నేడో రేపో విజ్ఞప్తి ప్రకటన చేస్తారట.

గర్రెపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఉన్నత పాఠశాల భవనాలు

మంత్రి నూకల రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం

కరీంనగర్, ఫిబ్ర 11

సుల్తానాబాద్ పంచాయత్ సమితిలోని గర్రెపల్లిగ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవనాలకు, కరీంనగర్ పంచాయత్‌సమితిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లాపరిషత్తు హైస్కూలు భవనాలకు మొన్న రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తమ కరీంనగర్ పర్యటన సందర్భముగా ప్రారంభోత్సవం జరిపారు.

గర్రెపల్లిలో సుల్తానాబాద్ సమితి అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు మంత్రికి స్వాగతమిచ్చారు. ఉభయగ్రామాల్లోనూ జరిగిన సభలకు జిల్లా పరిషద్ అధ్యక్షుడు శ్రీ కె. చొక్కారావు అధ్యక్షత వహించారు.

రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి విద్యార్థుల నుద్బోధిస్తూ క్రమశిక్షణను అలవరచుకోవలసిన ఆవశ్యకతను వక్కాణించారు. కరీంనగర్ జిల్లాలో 186 హైస్కూళ్లున్నాయి. ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటుకు రావాలంటే పన్నుల విధింపు అవసరం అని శ్రీ రామచంద్రారెడ్డి ప్రస్తావిస్తూ తెలంగాణజిల్లాలసమగ్ర ప్రగతికి పోచంపాడు ప్రాజెక్టు సత్వరం పూర్తికావడము ముఖ్యమన్నారు.

కరీంనగర్ సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాలరావు కొత్తపల్లిలోమంత్రికి స్వాగత మిచ్చారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లాకలెక్టర్ శ్రీ సి. బి. రావు కూడా ఉన్నారు. -----

పశ్చిమ గోదావరి నుండి బియ్యం ఎగుమతులు

జాబేవల్లి గూడెం, ఫిబ్ర 11

గత మూడు మాసాలలో పశ్చిమ గోదావరిజిల్లా నుండి 86 వేల టన్నుల బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు భారత ఆహార సంస్థ పంపినట్లు వెల్లడైనది. ఇందులో 7,042 టన్నులు కేరళకూ, 8 వేల టన్నులు మైసూరుకూ పంపబడింది. ఫిబ్రవరి మాసంలో 12,500 టన్నుల బియ్యం కేరళకు పంపబడుతుందని ఆహారసంస్థ జిల్లా మేనేజరు శ్రీ నారాయణ చెప్పారు.

ఎరువులను ఆహారసంస్థ ద్వారా పంపిణీ చేసే ప్రతిపాదన ఏదీ ఇంతవరకూ రాలేదని కూడా వీరు చెప్పారు.

తొమ్మిది వేల టన్నుల బియ్యాన్ని సనత్‌నగర్ గోదాములకు తరలిస్తారు. కర్నూలు, చిత్తూరు, విశాఖపట్టణం జిల్లాలకు ఒక్కొక్క దానికి వెయ్యి టన్నుల చొప్పున పంపుతారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో పాకేజి ప్లానుకు ఫోర్డు సంస్థవారు మరి కొంత సహాయం చేయ నిశ్చయించారు. మారుచేలోని ఎరువుల ఉత్పత్తి కేంద్రపు ఉత్పత్తి రోజుకు 150 టన్నులకు పెంచబడుతుంది.

తైచుంగ్ నేటివు విత్తనం పంపించుటకు అవుడే ఎరువులు సప్లయి అయినాయి, రైతుకుసలహాఇచ్చుటకు ప్రత్యేక నిబ్బంది కూడా నియమించబడింది.

నేషనల్ సీడ్ కార్పొరేషన్ వారు రైతులు పండించే ధాన్యాన్నిట్టిటాలు 6రి రూపాయల చొప్పున కొనుటకు తమ సంసిద్ధతను వెల్లడించారు. రైతులు తమ పంటలో సగ భాగాన్ని భారత ఆహార సంస్థకు అమ్ముతారు.

కేంద్రాహార దక్షిణ మండలంలోని శాఖ ఉద్యోగులు

మద్రాసు, ఫిబ్ర 11

దక్షిణ మండలంలోని కేంద్రఆహార మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న 8 వేల మంది, ఉద్యోగులు, అధికారుల్లో 2వేల మందిని ఫుడ్ కార్పొరేషన్‌కు బదిలీచేయటం జరిగింది. తక్కిన వేయి మంది విషయములోనూ ఆహార మంత్రిత్వశాఖ ఇంతవరకూ ఏ నిర్ణయానికి రాలేదు వీరు ప్రస్తుతం మదరాసు, విశాఖపట్టణం, మచిలీపట్నం, వాగపట్నం, తదితర రేవు పట్టణాలలోనూ చెదురుగా వున్నారు.

ఫుడ్ కార్పొరేషన్‌ను విధాన సంస్థగా గుర్తించటముతో బదిలీలు చేయటం అవసరమైంది.

ఈలోగా ఉద్యోగుల హక్కుల విషయములోనూ, పెన్షను సీనియారిటీ, ప్రమోషన్, యితర మంత్రిత్వశాఖలకు బదిలీ తదితర విషయాల్ని గురించి తగు హామీలకయి ఉన్నత అధికార వర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. (యు. పి. యస్)

దేశం ఒక సౌమ్య తేజస్విని కోల్పోయింది

స్వర్గీయ శాస్త్రికి కాంగ్రెసు విషయ నిర్ణయసభ జోహార్లు

నెహ్రూనగర్, ఫిబ్ర 10

కాంగ్రెసు విషయ నిర్ణయ సభ ఈఉదయం సమావేశం ప్రారంభించినప్పుడు వల్లభయలాల్ బహద్దర్ శాస్త్రికి జోహార్లర్పిస్తూ తీర్మానించింది భారత చరిత్రలో అతిక్లిష్ట దశ యందు శ్రీ శాస్త్రి ధైర్యంతో దీటుతో, దృఢవిధానంతో నాయకత్వం వహించారని ఆ తీర్మానంలో ప్రస్తుతించారు. శాంతి సాధనకై ఆయన తనకృషిలో విజయం పొందిన తరుణంలోనే ప్రపంచ దేశాలన్నింటి గౌరవాదరాల్ని అందుకున్న ప్రధాని శాస్త్రి కీర్తిశేషులు కావడం కూరవిధిచేష్టితమని దేశానికి పెద్దదెబ్బ అని విషయ నిర్ణయ సభ విచారాన్ని ప్రకటించింది.

స్వర్గీయ శాస్త్రి గుణవిశేషాలను, సుహృద్భావ సౌమనస్యాలను, నిరాడంబర ఆదర్శజీవనవైఖరులనువిషయ నిర్ణయసభ ఉగ్గడించింది. పాకిస్తాన్‌తో స్నేహపూర్వక సంబంధాల కొరకు ప్రాతిపదికను సాధించడానికి ఆయన తాష్కెంట్ వెళ్ళి పాక్ అధ్యక్షునితో కరచాలనం చేసి ఒక నిర్మర్మ ఒప్పందాన్ని రూపొందించారని ఆయన ఆత్మసాక్షిగా సాధించిన ఈ ఒప్పందాన్ని పాటించడానికి భారతీయులు ఉద్యుక్తులై ఆయనకు తమ శ్రద్ధాంజలి ఘటిస్తున్నారని సంతాప తీర్మానంలో ప్రస్తావించారు.

లాల్ బహద్దర్ మృతితో ఒకసౌమ్య తేజస్విని భారతదేశం కోల్పోయిందని తీర్మానంలో పేర్కొనబడింది.

దుర్గాపూర్‌లో గత ఎ-ఐ-సి-సి-సమావేశానంతరం ఇప్పటివరకూ స్వర్గీయులయిన 40 మంది కాంగ్రెసు ముఖ్యులకు నేడు ఈతీర్మానం ద్వారా జోహార్లర్పించబడినాయి. సభ్యులంతా లేచి నిలువబడి ఒక నిమిషం మౌనం పాటించారు.

మరి 40 మందికి ప్రశ్రద్ధాంజలి

నేడు శ్రద్ధాంజలి ఘటించబడిన స్వర్గీయులు వీరు:

లాల్ బహద్దర్ శాస్త్రి, మోహన్ లాల్ సక్సేనా, బ్రజ్బాంత రాయ్ మెహతా, సరోజినీ నాయుడు, సి-ఎం- పటేల్, చినిభాయ్ పటేల్, యు. శ్రీనివాస మల్లయ్య, ఎన్-వి-గాడ్గిల్, డా॥ పంజాబ్‌రావు దేశముఖ్, ఎస్.ఎస్ ఏ అజీజ్, మాల్లా గౌడర్, వి-సి- వళినస్వామి గౌడర్, సుబ్బరాజులు, టి-ఎం- మనికోవార్, కె- దురైస్వామి నత్తార్, ఎస్-పి శివసుబ్రహ్మణ్య నాడార్, టి-కె-శ్రీనివాసఅయ్యర్, టి-ఎస్ చొక్కలింగం, గోపీచంద్ భార్గవ, లాల్ దుని చంద్ అల్లివీ, బటు కేశ్వర దత్ బేగం జి-ఎం- బక్షి, అలీముద్దీన్ అహమద్, భవానీ శంకర నంద్యాలా, గౌరీశంకర ఉపాధ్యాయ, మహేశ్ శరణ్, రామేశ్వర్ సిన్హా, కెల్లాన్ నాయకర్, అలపాటివెంకటామయ్య, ఎం-వి- రమణరావు, పండిత సత్యదేవ విద్యాలంకార్, అబ్దుల్ సత్తార్, జగబంధుపాసు, అశుతోష్ కలి, ఉల్లాకర్ దత్, రాధామోహన్ సాహు, శాంతిలాల్ శర్మ, దళపత్ రాం పాఠక్, టి-వి- కదం, కె-వి- సన్నగిరి, ఖుష్వీర్ సింగ్ వారోజీ. (యు.పి.యస్)

టాక్సీలోనే తొమ్మిదో కాన్పు

షికాగో, ఫిబ్ర 11

కాన్పు నిమిత్తము టాక్సీలో ఆసుపత్రికి పోతున్న ఒక అమెరికన్ యువతి ఎట్టి సహాయమూ లేకుండా టాక్సీ సీటులోనే శిశువునుకని చక్కగా దిగి టాక్సీడబ్బు చెల్లించి గృహానికి చేరుకుంది. ఆమెపేరు ఇరెనే డేవిస్ (17). ఆమె భర్త శాలీ జెస్సీ గిల్బర్టు (88) ఎనిమిది మంది సంతానానికి తండ్రి. తాజా సంతానాన్ని చూడడానికి తనకు భయంగా ఉందనీ ఇక పిదట తనకు సంతానం ఉండకపోవచ్చుననీ గిల్బర్టు అన్నాడు.

కేరళ విద్యార్థులపై జరిగిన పోలీసు జులుం విచారణ

రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుని నియామకం

తిరువేంద్రమ్, ఫిబ్రవరి 11

ఫిబ్రవరి మొదటి తేదీన క్విలాన్ కొట్టాయంలో జరిగిన ఆహార ప్రదర్శనలందు విద్యార్థులపై పోలీసులు అత్యాచారాన్ని జరిపారన్న ఆరోపణ విచారణకు రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు జార్జి థామస్‌ను నియమించ కేరళ ప్రభుత్వం నిర్ణయించింది.

భారత ఆహార ఇబ్బందుల నివారణ

సహాయపడుటకు సమితి ఆహార వ్యవసాయ సంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్ర 11

ప్రస్తుత ఆహార క్లిష్టతలో అంతర్జాతీయ సహకారాన్ని రాబట్టుటకు సమితి ఆహార వ్యవసాయ సంస్థ భారతదేశానికి తోడ్పడుటకు సంసిద్ధతను వ్యక్తం చేసింది.

